## జాతకం

# నా జీవితం ఇంతేనా?

పూజ్యునీయురాలు శ్రీ పద్మజా మేడమ్ గారికి యం.శ్రీలక్ష్మి నమస్కరాలు. నాకు ఇంకా వివాహం కాలేదు. ఆస్తిలేదు, తల్లిలేదు. నా వయస్సు 43 సంవత్సరములు నాన్నగారు సేవ చేస్తూ మా అన్నయ్యలు నెలనెలా ఇచ్చే సొమ్ముతో సాగిస్తున్నాను. దయచేసి నా జీవితం, వివాహం, ఉపాధి, సంతానం, స్వగృహ యోగం ఉన్నయా లేదా తెలుపగలరు. జీవితాంతం ఎలా నెట్టుకురావాలో తలుచుకుంటే భయమేస్తుంది. దయచేసి చేయవలసిన పూజలు తెలపండి.

పేరు : యం.శ్రీలక్ష్మి

పుట్టినతేది : 15-06-1968

సమయం : రాత్రి గం॥ 07.30 ని॥

జన్మస్థలం : అనకాపల్లి, విశాఖపట్టణం జిల్లా



శ్రీలక్ష్మి!, మీది మకరరాశి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం. అయితే మీరు అడిగిన ప్రశ్న ప్రకారం అన్ని యోగాలున్నాయి. కానీ, చాలా ఆలస్యమే కనబడుతున్నది. కావున క్రింద సూచించిన పరిహారాలు తప్పనిసరిగా పాటించండి.

**పరిహారాలు:**

1. చేతికి నవరత్నాలు, ముత్యం, పచ్చ వుంటే తీసెయ్యండి.
2. ప్రతి బుధవారం శివాలయాన్ని దర్శించండి (17 వారాల పాటు)
3. చేతికి కెంపు + పుష్యరాగం (2 క్యారెట్లు) కలిపి కుడిచేతి ఉంగరం వేలికి ధరించాలి.
4. ఉత్తర దిశలో ఇబ్బందులున్న ఇంట్లో మీరు నివశిస్తున్నట్లుంది. ఒకవేళ అదే నిజమైతే.. ఉత్తర ముఖద్వారం, ఉత్తరం తలుపు, ఉత్తరం పెరుగుదల, ఉత్తరాన ఏదో అడ్డంకి ఉన్నట్టుంది. దాన్ని వెంటనే సరిచేసు కుంటే కానీ మీ జాతకంలో దోషాలు సంపూర్ణంగా తొలగిపోవు.

★★★

**నా పేరు: నీరజ, పుట్టిన తేది: 1 నవంబర్ 1969, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా.**

**ప్రశ్న: మెడికల్ టెన్షన్, ఇంటి సమస్యలు, ఆరోగ్య సమస్యలు**

2011 నవంబర్ 8 నుంచి అనారోగ్యం. ఇంకా పెరిగే అవకాశం, క్లినిక్ సమస్యలు. 2009 చాలా ఇబ్బందికరంగా కనబడుతోంది.



**పరిహారాలు...**

1. చంద్రుడు అననుకూలము.
2. ప్రతి సోమవారం దేవాలయ సందర్శన.
3. శని, గురు జపం.
4. ముత్యం పనికిరాదు, నీలం వద్దు.
5. రూబీ (కెంపు) + పుష్యరాగం వెంటనే ధరించాలి (కుడిచేతి రింగ్ వేలికి కలిపి).
6. వాస్తు ప్రకారం 'వాయవ్యం' పనికిరాదు. తెగటం, పెరగటం వీధిశూల, ద్వారం, ముఖద్వారం ఎత్తు, కామన్‌వాల్ ఇవి అన్నీ కానీ, కొన్ని కానీ 'వాయువ్యం'లో వుండుట చాలా తప్పు. నరాలకు సంబంధించిన ఇబ్బందులు, మానసిక అంశాంతి వంటి ఇబ్బందులు ఉన్నాయి. కావున పైన చెప్పిన పరిహారాలు తప్పకుండా పాటించండి.

★★★

నా పేరు ఈశ్వరరావు, పుట్టిన తేది: 12 నవంబర్ 1969, పుట్టిన సమయం: 11.55 (పగలు), పుట్టిన ఊరు మండలం: టెక్కలి.

ప్రశ్న: నా యొక్క జాతకకుండలి సంపూర్ణంగా నిర్మొహమాటంగా వివరించగలరు. అలాగే మా ఇద్దరు అమ్మాయిల జాతకాలకు కూడా పరిష్కరా మార్గం తెలియజేయండి. వారి వివరాలు కూడా ఇస్తున్నాను.

**1. సీతామహాలక్ష్మి, పుట్టిన తేది: 12 ఏప్రిల్, పుట్టిన సమయం: 11.25 (అర్థరాత్రి), పుట్టిన ఊరు: విశాఖపట్నం**

**ప్రశ్న: మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా తెలియజేయండి.**

**3. యమున, పుట్టిన తేది: 20 సెప్టెంబర్ 2004, పుట్టిన సమయం: 11.50 మిడ్‌నైట్, పుట్టిన ఊరు: విశాఖపట్నం**

**ప్రశ్న: మా అమ్మాయి జన్మకుండలి సంపూర్ణంగా వివరించగలరు.**

ఈశ్వరరావు గారూ, పత్రికాముఖంగా పూర్తి జన్మకుండలి వివరించడం సాధ్యమవుతుందా ఒకసారి ఆలోచించండి. అది సాధ్యం కాదు. ఎవరికైనా సరే క్లుప్తంగానే వివరిస్తాం. ఎందుకంటే.. మీలాంటి పాఠకుల ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వాలి కదా! మీకు సంపూర్ణంగా తెలుసుకోవాలంటే వ్యక్తిగతంగా వచ్చి కలవండి.

★★★

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ......................................

పుట్టిన తేదీ : ......................................

పుట్టిన సమయం : ..............................

పుట్టిన ఊరు (మండలం) : ....................

ప్రశ్న : ......................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 16-11-2014 నుండి 22-11-2014 రాశిఫలం



**మేషం: Aries** (అశ్విని, భరణి, కృత్తిక - 1) :గృహంలో పరిస్థితులు ఆందోళనకు గురిచేస్తాయి. ఇంట్లో ఒకరి అనారోగ్యం వల్ల వైద్యున్ని సంప్రదిస్తారు. ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఒక స్త్రీ వల్ల పేరు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లుతుంది. మీ చుట్టూ ఉన్నవారే మీకు ద్రోహం చేస్తున్నారనే వాస్తవాన్ని గ్రహిస్తారు. వారం చివరిలో ప్రయాణాలు చేయాల్సివస్తుంది.



**వృషభం: Taurus** (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2): సంతానం, విద్య లేదా వివాహ ప్రయత్నాల్లో ఆటంకాలు ఏర్పడతాయి. ఇక రాదు అనుకున్న ధనం చేతికందుతుంది. భార్యాభర్తల మధ్య ఉన సమస్యలు ఎక్కువవుతాయి. గృహావసరాలకు విలువైన వస్తువులు సమకూరుతాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు పెడతారు. ఒక స్త్రీ సహకారంతో నూతన ప్రయత్నాలు ప్రారంభిస్తారు. దైవసంబంధ కార్యములకు ధనం విరాళంగా ఇస్తారు.




**మిథునం: Gemini** (మృగశిర -3,4, ఆరుద్ర, పునర్వసు - 1,2,3): తొందరపాటు నిర్ణయాలు తీసుకొని వాటి వల్ల నష్టపోయే అవకాశం ఉన్నది. కోపం తగ్గించుకొని నిదానంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి. సమస్యలు పరిష్కారం అవుతాయి. దీర్ఘకాలికంగా సమస్యలతో ఉన్న మీ ఆస్తులు మీ సొంతం అవుతాయి. అజీర్ణ లేదా చర్మ సంబంధ వ్యాధులు భాదిస్తాయి. జీవితభాగస్వామికి వృత్తిలో అభివృద్ధి లభిస్తుంది.



**కర్కాటకం: Cancer**(పునర్వసు -4,గృహావసరాలకు ఒక నూతన వస్తువు కొనుగోలు చేస్తారు. రావలసిన ధనం చేతికి అందుతుంది. ఒక స్త్రీ సహకారం లభిస్తుంది. శుభవార్తలు వింటారు. స్త్రీలకు ఉద్యోగంలో అభివృద్ధి పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. సోమవారం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. అజీర్ణ సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్తపడండి.



**సింహం: Leo** (ముఖ, పుబ్బ, ఉత్తర -1): కుటుంబ ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఋణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. ఒక స్త్రీని రహస్యంగా కలుసుకుంటారు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో హోదా, గౌరవం పెరుగుతాయి. నూతన వాహనం సమకూరుతుంది. భార్యకు అనారోగ్యం వల్ల దంపతుల మధ్య ఎడబాటు వస్తుంది.



**కన్య: Virgo** ( ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2):వారం ప్రారంభంలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధువుల నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. సోమ, మంగళవారాల్లో ధనలాభం. అనుకున్న పనులు పూర్తవుతాయి. శుక్రవారం ధనవ్యయం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన పన్నులు చెల్లిస్తారు. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. కొత్త స్నేహితులతో పరిచయం ఏర్పడుతుంది. అధికారంలో ఉన్న ఒక స్త్రీ సహాయపడుతుంది.



**తుల: Libra** (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3):ఆది, శుక్రవారాల్లో ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. ఇన్స్యూరెన్సు, చిట్‌ఫండ్స్ ద్వారా ధనం లభిస్తుంది. శనివారం ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఎక్కువగా చేయాల్సివస్తుంది. మీ కుటుంబంలో ఒకరికి అనారోగ్యం కలిగే అవకాశం ఉన్నది.



**వృశ్చికం: Scorpio** (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ)భవిష్యత్తు గురించి నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. విదేశీ అవకాశాలు వస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశిస్తారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ప్రేమికులు పెళ్లి విషయంలో ఒక అంగీకారానికి వస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. గురువారం ఆరోగ్యం గురించి జాగ్రత్త తీసుకోండి. శనివారం అనుకున్న కార్యక్రమాలు పూర్తి అయి ధనం చేతికి అందుతుంది.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): విద్యారంగంలో ఉన్నవారికి మంచి గుర్తింపు వస్తుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు. ఒక స్త్రీతో రహస్య మంతనాలు చేస్తారు. దంపతుల మధ్య ఎడబాటు వస్తుంది. వృత్తిలో మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సంతానంలో ఒకరికి మంచి హోదా, గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణాలు చేయాల్సివస్తుంది. వ్యాపార భాగస్తులు విడిపోయే పరిస్థితులు వస్తాయి.



**మకరం: Capricorn** (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): ఆత్మీయులైనవారితో ఆనందంగా గడుపుతారు. విదేశీ అవకాశాలు వస్తాయి. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఋణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. ఉద్యోగస్తులకు ఆకస్మిక బదిలీలు జరగవచ్చు. రహస్య ఆదాయం వస్తుంది. కుటుంబంలో ఒకరి ఆనారోగ్యం ఆందోళన కలిగిస్తుంది.



**కుంభం: Aquarius** (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3)శ్రమకు తగిన ఫలితం, గుర్తింపు వస్తాయి. బంధువులతో విరోధం వస్తుంది. ఋణదాతల నుండి ఒత్తిడి పెరుగుతుంది. వృత్తిలో ఇతరులు జోక్యం చేసుకోవడం వల్ల అసహనం, చికాకుకు గురవుతారు. ప్రభుత్వ ఉద్యోగులకు అధికారుల నుండి సమస్యలు వస్తాయి. చిరు ఉద్యోగుల వృత్తికి భంగం కలిగే అవకాశం ఉన్నది. యజమానులతో జాగ్రత్తగా వ్యవహరించండి.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర -4, ఉత్తరాభాద్ర, రేవతి):విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు, అవకాశాలు వస్తాయి. మీ ఆలోచనలు అమలు చేయడానికి తగిన ధనం లభిస్తుంది. కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగ అవకాశం వస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీలతో విరోధం వస్తుంది. స్త్రీలకు ఆదాయం పెరుగుతుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. శుక్ర, శనివారాల్లో ముఖ్యమైన పనులు, ప్రయాణాలు, ఆపరేషన్లు వంటివి వాయిదాపడతాయి.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmajaastro.com